# ధనర్జనే ధ్యేయంగా కల్తీ పెట్రో దందా

- బాటిల్ పెట్రోల్ తో బయటపడ్డ కల్తీ భాగోతం
- జిల్లా సరిహద్దు.. అధికారుల పర్యవేక్షణ లోపం
- రెచ్చిపోతున్న అక్రమార్కులు..

**జిల్లేడు - చౌదరిగూడెం ఆగస్టు 05 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** ప్రజల రక్తాన్ని పీల్చి పిప్పి చేస్తూ, ఎలాగైనా సరే జేబులు నింపుకోవడమే ధ్యేయంగా అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. రంగారెడ్డి జిల్లా సరిహద్దు మండలమైన జిల్లేడు-చౌదరిగూడెంలో అధికారుల పర్యవేక్షణ లోపాన్ని ఆసరాగా చేసుకుని నాయరా పెట్రోల్ బంక్ యాజమాన్యం కల్తీ దందాకు తెరలేపింది. వాహనాల్లో పెట్రోల్‌కు బదులు నీటిని నింపి, ప్రజల కష్టార్జితాన్ని దర్జాగా దోచుకుంటున్న వైనం స్థానికంగా తీవ్ర దుమారం రేపుతోంది. సోమవారం ఓ వాహనదారుడు తన వాహనంలో ఇంధనం అయిపోవడంతో పెట్రోల్ బంక్‌లో లీటర్ బాటిల్‌లో పెట్రోల్ పోయించాడు. అయితే, ఆ బాటిల్‌లోని ద్రవం రంగు మారడాన్ని గమనించిన అతడు పరిశీలించగా.. బాటిల్ అడుగున స్పష్టంగా నీరు కనిపించింది. దీంతో షాక్‌కు గురైన సదరు వాహనదారుడు బంక్ యాజమాన్యాన్ని నిలదీశాడు. ఈ విషయం కాస్తా ఊరంతా వ్యాపించడంతో స్థానిక వాహనదారులు, ప్రజలు పెద్ద ఎత్తున పెట్రోల్ బంక్ వద్దకు చేరుకుని తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.




**చిట్టచివరి మండలం.. అక్రమార్కులకు అడ్డా**

ఒకప్పుడు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోనూ, ప్రస్తుతం రంగాజిల్లాలోనూ ఈ మండలం చిట్టచివరి సరిహద్దుగా ఉంది. జిల్లా పాలనా కేంద్రానికి సుదూరంగా ఉండటంతో అధికార యంత్రాంగం పర్యవేక్షణ ఇక్కడ తూతూమంత్రంగా మారింది. ఇదే అదును గా భావిస్తూ కేటుగాళ్లు కల్తీ వ్యాపారాలతో సొమ్ము చేసుకుంటున్నారు. ఒకవైపు గ్రామా టోల్లో ఏరులై పారుతున్న అక్రమ మద్యం బెల్ట్ షాపులు, మరోవైపు పెట్రోల్ బంకుల్లో కల్తీ ఇంధనం.. ఇలా ప్రజల రక్తాన్ని పీల్చి పిప్పి చేస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలి**

ఎన్ని రోజుల నుంచి ఈ కల్తీ భాగోతం సాగుతోందో తెలియక వాహనదారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. కల్తీ ఇంధనం వల్ల తమ వాహనాల ఇంజన్లు పాడైపో తున్నాయని వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ మరియు ఉన్నతా ధికారులు తక్షణమే స్పందించి, క్షేత్రస్థాయిలో సమగ్ర తనిఖీలు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. కల్తీకి పాల్పడుతున్న నాయరా పెట్రోల్ బంక్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకుని, బంక్‌ను సీజ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# నూతన యాప్ ద్వారానే ఎరువుల విక్రయాలు

- ఎరువుల పంపిణీలో పారదర్శకత
- పాత ఈ-పాస్ విధానానికి స్వస్తి
- ఆగస్టు 6 నుంచి ఎఫ్ ఎఫ్ ఎస్ అమలు
- పరిగి సహాయ వ్యవసాయ సంచాలకులు అరుణ



**పరిగి, ఆగస్టు 05 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** నూతన యాప్ ద్వారానే ఎరువుల విక్రయాలు పాత విధానానికి స్వస్తి. ఆగస్టు 5 సాయంత్రం 5 గంటలకే నిలిచిపోనున్న పాత ఈ-పాస్ సేవలు ఆధార్ ఆధారిత ధ్రువీకరణతో రైతులకు సులభంగా ఎరువుల పంపిణీ అని పరిగి సహాయ వ్యవసాయ సంచాలకులు తెలిపారు. కేంద్ర రసాయనాలు ఎరువుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఎరువుల విక్రయాలలో పారదర్శకత సమర్థత జవాబుదారీతనం పెంపొందించేందుకు రూపొందించిన ఎఫ్ ఎఫ్ ఎస్ ఫ్రేమ్‌వర్క్ ఫర్టిలైజర్ సేల్ యాప్‌ను వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా ఈ నెల 6వ తేదీ నుంచి అమలు చేయనున్నట్లు పరిగి సహాయ వ్యవసాయ సంచాలకులు అరుణ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రస్తుతం అమల్లో ఉన్న ఈ-పాస్ ఎఫ్ బి ఎ విధానాల ద్వారా ఎరువుల విక్రయాలు ఈ నెల 5వ తేదీ సాయంత్రం 5 గంటలతో ముగుస్తాయి ఆ తర్వాత విక్రయ వ్యవస్థ స్వయంచాలకంగా నవీకరణ అప్‌గ్రేడ్ అవుతుంది ఆగస్టు 6 నుంచి ఎరువుల అమ్మకాలన్నీ కేవలం ఎఫ్ ఎఫ్ ఎస్ యాప్ ద్వారానే నిర్వహిస్తారని అరుణ తెలిపారు. నూతన విధానంలో రైతులు తమ ఆధార్ ఆధారిత ధ్రువీకరణ ద్వారా చాలా సులభంగా ఎరువులు పొందవచ్చు జిల్లాలో ఎరువుల లభ్యత నిల్వలు విక్రయాలు పంపిణీ ప్రక్రియపై ఈ వ్యవస్థ ద్వారా మరింత సమర్థవంతమైన పర్యవేక్షణ సాధ్యమవుతుంది. ?కొత్త విధానంపై రైతులకు అవగాహన కల్పించి బుకింగ్‌లో సహాయపడేందుకు మీసేవ కేంద్రాల నిర్వాహకులకు ప్రత్యేక సూచనలు జారీ చేశారు అదేవిధంగా ప్రతి ఎరువుల విక్రేత తమ దుకాణం వద్ద రైతులకు సాయపడేందుకు స్వచ్ఛంద సేవకులను అందుబాటులో ఉంచాలి వీరు రైతుల బుకింగ్ ధ్రువీకరణ కొనుగోలు ప్రక్రియలో పూర్తి సహకారం అందిస్తారన్నారు. రైతులకు సులభ సేవలు అందించేందుకు ప్రవేశపెడుతున్న ఈ నూతన విధానానికి జిల్లాలోని ఎరువుల విక్రేతలు వ్యవసాయ అధి కారులు రైతులు పూర్తి సహకా రం అంది ంచాలని ఆమె కోరారు.

# అక్రమంగా కల్తీ ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు

- నకిలీ ఎరువులపై టాస్క్ ఫోర్స్ ఆకస్మిక తనిఖీలు
- ఈ నెల 6 నుంచి కొత్త యాప్ ద్వారానే ఎరువుల పంపిణీ..

**దోమ, ఆగస్టు 05 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** నకిలీ ఎరువుల విక్రయాలను అరికట్టడమే లక్ష్యంగా శనివారం వికారాబాద్ జిల్లా దోమ మండలంలో టాస్క్ ఫోర్స్ బృందం పలు ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు డిప్యూటీ తహసీల్దార్ నర్సింహులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి గ్యామ, వ్యవసాయాధికారి ప్రభాకర్ రావు, స్థానిక సబ్ ఇన్‌స్పెక్టర్లతో కూడిన బృందం ఈ తనిఖీల్లో పాల్గొంది. ఈ తనిఖీల్లో భాగంగా దుకాణాల్లో ఉన్న డిఎపి, ఇతర ఎరువుల నిల్వలను, సంబంధిత బిల్లులు, నమూనా పత్రాలను కూలంకషంగా పరిశీలించారు. వ్యాపారులు ఎవరైనా అనధికారిక లేదా నాణ్యత లేని ఎరువులను విక్రయిస్తున్నారా అనే కోణంలో తనిఖీలు చేపట్టారు. ఇకపై మండలంలో అక్రమ ఎరువుల రవాణా, విక్రయాలపై టాస్క్ ఫోర్స్ బృందం నిరంతరం నిఘా ఉంచు తుందని అధికారులు స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే ఎరువుల నియంత్రణ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు.



**కొత్త యాప్ ద్వారానే ఎరువుల అమ్మకాలు**

కేంద్ర ప్రభుత్వ ఎరువుల మంత్రిత్వ శాఖ సూచనల మేరకు ఈ నెల 6వ తేదీ నుంచి దేశవ్యాప్తంగా ఎరువుల విక్రయ వనరుల యాప్ అందుబాటులోకి రానుంది. వికారాబాద్ జిల్లాలో కూడా అదే రోజు నుంచి యూరియా, డిఎపి, కాంప్లెక్స్ ఎరువులన్నీ ఈ నూతన విధానం ద్వారానే క్యూఆర్ కోడ్ ఆధారంగా విక్రయిస్తారని అధికారులు తెలిపారు. ప్రస్తుతం వాడుకలో ఉన్న రాష్ట్ర స్థాయి యాప్ నిలిచిపోతుందని వెల్లడించారు. రైతులు ఎరువుల విక్రయ వనరుల యాప్‌ను డౌన్ లోడ్ చేసుకోవా లని, కేవలం లైసెన్స్ ఉన్న వ్యాపారుల వద్దనే ఎరువులు కొనుగోలు చేయాలని అధికారులు సూచించారు.

రహదా రుల పక్కన, మధ్యవర్తుల వద్ద తక్కువ ధరకు లభించే నకిలీ ఎరువులను నమ్మి మోసపోవ ద్దని, దానివల్ల పంట దిగుబడి తగ్గి తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లు తుందని హెచ్చరించారు. మం డలంలో ఎవరైనా అక్రమంగా ఎరువులు విక్రయిస్తే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# గిరిజన ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయుల వేతనాలు పెంచాలి



- గిరిజన సంక్షేమ శాఖ అధికారులకు వినతి పత్రం అందజేత

**కుల్కచర్ల, ఆగస్టు 05 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్ ఉపాధ్యాయుల గౌరవ వేతనాన్ని తక్షణమే పెంచాలని డిమాండ్ చేస్తూ గిరిజన సంక్షేమ శాఖ వికారాబాద్ జిల్లా సహాయ సంచాల కులకు ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ వినతి పత్రం అందజేశారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించ కపోతే ఆగస్టు 17 నుండి రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె చేపట్ట నున్నట్లు హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2015-16 విద్యా సంవత్సరం నుండి ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న రెగ్యులర్, కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్లతో సమానమైన విద్యా అర్హతలు కలిగి ఉండి, వారితో సమానంగా బోధన చేస్తున్నప్పటికీ తమకు నెలకు కేవలం పదివేల మూడు వందల రూపాయిల వేతనం మాత్రమే ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ధరల కాలంలో ఈ కొద్దిపాటి జీతంతో కుటుంబ పోషణ తీవ్ర భారంగా మారిందని పేర్కొన్నారు. కాంట్రాక్ట్ ఉపాధ్యాయులతో సమానంగా తమకు కూడా గౌరవ వేతనం చెల్లించాలని, ఈ విషయమై ఆర్థిక శాఖలో పెండింగ్‌లో ఉన్న దస్త్రానికి ఆమోదం తెలపాలని విజ్ఞప్తి చేశారు. గతంలో అధికారులకు, ప్రజాప్రతినిధు లకు పలుమార్లు విన్నవించినా ఫలితం లేకపోవడంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 339 మంది అకాడమిక్ ఇన్?ట్రక్టర్లు ఈ సమ్మెలో పాల్గొంటారని స్పష్టం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని, లేనిపక్షంలో నిరవధిక సమ్మెను ఆపే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా ఉపాధ్యాయ బృందం సభ్యులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతుకలపై కాంగ్రెస్ కక్షసాధింపు చర్యలు మానుకోవాలి

- డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్‌కు సెక్యూరిటీ పెంచాల్సిందే..
- పరిగిలో అంబేద్కర్ విగ్రహం వద్ద బిఆర్ఎస్ నేతల ధర్నా..

**పరిగి, ఆగస్టు 05 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** భారత సివిల్ సర్వీసెస్ మాజీ అధికారి, బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్‌కు బుల్లెట్‌ప్రూఫ్ వాహనాన్ని పునరుద్ధరించి, పూర్తి స్థాయి భద్రతను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ.. పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఆదేశాల మేరకు, పరిగి నియోజకవర్గ నాయకులు మంచన్‌పల్లి ఆనంద్ అధ్యక్షతన మంగళవారం పరిగి పట్టణంలోని కొడంగల్ చౌరస్తా నుంచి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు రాష్ట్ర ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ విజయ్ ఆర్య క్షత్రియ, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అంజనేయులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతిగారి సురేందర్, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, కౌన్సిలర్లు జాక్ రవి, మీడి గడ్డి శ్రీనివాస్, ఆనెం అంజనేయులు, నరేష్, మీర్ తాహెర్ అలీ, ఎదిరే కృష్ణ,లు ముఖ్య అతిథులుగా హాజరవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన నిరసన సభలో పలువురు ముఖ్య నాయకులు మాట్లాడుతూ.. మాజీ ఐపీఎస్ అధికారిగా డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ దేశానికి, రాష్ట్రానికి విశిష్ట సేవలందించారని కొనియాడారు. తన అధికారిక విధి నిర్వహణలో ఎంతో మంది నిరాశ్రయులైన యువతను, నక్సలైట్లను ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడంలో ఆయన కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. శాంతి భద్ర తల పరిరక్షణలో ఆయన చూపిన చొరవ, సామాజిక సంక్షేమంలో తీసుకువచ్చిన మార్పుల వల్ల ఆయనకు భద్రతాపరమైన ముప్పులు పొంచి ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తీవ్రమైన రక్షణ అవసరం ఉన్న ప్రజా నాయకుడికి ఉన్నపళంగా భద్రతను తగ్గించడం, బుల్లెట్‌ప్రూఫ్ వాహనాన్ని ఉపసంహరించుకోవడం తీవ్ర ఆందోళనకరమని బిఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. ప్రభుత్వ విధానాలను, లోపాలను ప్రశ్నిస్తున్నారనే ఏకైక కారణంతో రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగానే భద్రతను తగ్గించారని ఆరోపించారు. ప్రశ్నించే గొంతులను నొక్కేలా వ్యవహరించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి, రాజ్యాంగ విలువలకు పూర్తి విరుద్ధమని స్పష్టం చేశారు. డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్‌కు తక్షణమే బుల్లెట్‌ప్రూఫ్ వాహనాన్ని పునరుద్ధ రించి, మునుపటి లాగే పూర్తి స్థాయి భద్రతను పునరుద్ధరించాలని భారత రాష్ట్ర సమితి, ఆర్.ఎస్.పి.

సైన్యం డిమాండ్ చేశా యి. ప్రభుత్వం ఈ డిమాండ్లపై వెంటనే స్పందించని పక్షంలో, ఈ ఆందోళనను నియోజకవర్గానికే పరిమితం చేయకుండా రాష్ట్రవ్యాప్తంగా ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఉధృతం చేస్తామని హెచ్చరించాయి. ఈ కార్యక్రమంలో పూడూరు మండల నాయ కులు దేవనోని గూడెం వెంకటయ్య, మండల ఉపాధ్యక్షుడు రాయిస్ ఖాన్, తొండపల్లి సర్పంచ్ కృష్ణ, చిట్యాల సర్పంచ్ రాజు, సైదు పల్లి రాములు, ఎమ్మార్పీఎస్ మండల అధ్య క్షుడు వెంకట్ రాములు, యువనాయకుడు రఘువీర్, తాండూరు అరుణ్ రాజ్, చేవెళ్ల రాజమహేంద్ర వర్మ, గండీడ్ మండల్ బిఆ ర్ఎస్ నాయాకులు వెంకట్ రాములు, దస్త య్య, చందూ మహరాజ్, అశోక్, ఎం. శ్రీని వాస్, ప్రభుదాస్, రవి, నరేష్, యాది రామ్, నవీన్, నగేష్, జి. రాజు, సురేష్, వాలి, వెంక ట్, ప్రసాద్, బి. శ్రీనివాస్, ఆనంద్, శ్రీకా ంత్, ఎం. మహేందర్ తదితరులు పాల్గొ న్నారు.







# పట్టుదలతో చదివి పోలీస్ ఉద్యోగం సాధించాలి

- రాత పరీక్షతో పాటు ఫిజికల్ ఈవెంట్స్‌పై దృష్టి పెట్టండి
- పరిగి డీసీఎంఎస్ చైర్మన్ సంతోష్

**పరిగి, ఆగస్టు 05 ( తెలంగాణ దైలి న్యూస్ ) :** ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పోలీస్ ఉద్యోగాల నోటిఫికేషన్‌ను మన పరిగి నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ యువకులు గొప్ప అవకాశంగా మలుచుకోవాలని డీసీఎంఎస్ సంతోష్ పిలుపునిచ్చారు. పోలీస్ కొలువు సాధించాలనే లక్ష్యం ఉన్న అభ్యర్థులు ఇప్పటి నుంచే పూర్తి ఏకాగ్రతతో, ప్రణాళికాబద్ధంగా ప్రిపరేషన్ ప్రారంభించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలీస్ ఉద్యోగం అనేది కేవలం ఒక పరిపాలనా హోదా మాత్రమే కాదు, సమాజానికి సేవ చేసే అద్భుతమైన అవకాశం. మన వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గానికి చెందిన యువతలో ఎంతో ప్రతిభ ఉంది. సరైన లక్ష్యంతో, పట్టుదలతో శ్రమిస్తే విజయం తప్పక లభిస్తుంది" అని పేర్కొన్నారు. అభ్యర్థులు కేవలం రాత పరీక్షపైనే కాకుండా, శారీరక సామర్థ్య (ఫిజికల్) పరీక్షలపై కూడా సమాన దృష్టి పెట్టాలని సూచించారు. సమయాన్ని వృథా చేయకుండా, ప్రతిరోజూ క్రమం తప్పకుండా చదువుకుంటూ, ఫిజికల్ ఈవెంట్స్ కోసం సాధన చేయాలని కోరారు. పోటీ పరీక్షల్లో విజయం సాధించేందుకు అవసరమైన అన్ని రకాల పరీక్షల్లో నెగ్గి, మన నియోజకవర్గానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని నిరుద్యోగ యువతకు సూచించిన డిసిఎంఎస్ సంతోష్,



